మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 10-10-2025 | సంపుటి : 14 | సంచిక :124 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 10-10-2025 | Volume :14 | Issue:124 | Pages:8 | Cost : 3 |



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066





# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్

**హైదరాబాద్, అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణలో స్థానిక సంస్థల నోటిఫికేషన్ రద్దైంది. ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గత నెల 29న ఇచ్చిన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు నిలిపివేస్తున్నట్టు ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేస్తున్నట్టు ఎన్నికల సంఘం పేర్కొంది.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9 అమలుపై కోర్టు మధ్యంతర స్థాయిలో స్టే విధించింది. జీవో అమలు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే అభ్యంతరాల దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. ఇక బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌పై తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది తెలంగాణ హైకోర్టు .

# బీసీ రిజర్వేషన్లు..

## తెలంగాణ హైకోర్టు షాక్..



**హైదరాబాద్, అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఇవాళ (గురువారం) బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది.

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిన్న పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా వాడుకుంటోంది..



**ఢిల్లీ: అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)** బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు.అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50% క్యాప్‌ను నిర్దేశించిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు.

## రైతులకు శుభవార్త..

**హైదరాబాద్, అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రైతులకు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తీపికబురు చెప్పారు. మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డితో మద్దతు ధరకు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంపై మంత్రి సుధీర్ఘంగా చర్చించారు. అయితే కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు మద్దతుధర

2లో



## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోంది..



**హైదరాబాద్, అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించడంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్పందించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోందని ఆరోపించారు. 55 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ ఢిల్లీ నేతలతో పోరాటం చేయండి.. కలిసి రావడానికి బీఆర్ఎస్ సిద్ధమని హరీష్‌రావు తెలిపారు.బీసీ రిజర్వేషన్‌లో

2లో

# స్థానిక సంస్థల ఎన్నికలు..





**హైదరాబాద్, అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)** ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు (గురువారం) కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఫైనల్ చేయాలని సూచించారు.పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల ప్రక్రియకు సమయం

2లో

# నా ఫ్రెండ్‌తో మాట్లాడాను..!

## ట్రంప్‌తో ఫోన్ కాల్ తర్వాత ప్రధాని మోదీ షాకింగ్ ట్వీట్



**అక్టోబర్ 09 (నమస్తే హైదరాబాద్)**ఒక ముఖ్యమైన దౌత్య పరిణామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడి "చారిత్రక గాజా శాంతి ప్రణాళిక" విజయవంతం కావడంపై ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రధాన మంత్రి ట్రంప్‌ను తన స్నేహితుడిగా అభివర్ణించారు. అదే సమయంలో సంఘర్షణతో బాధపడుతున్న ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడంలో పురోగతి పరిమాణాన్ని ప్రస్తావించారు. కొనసాగుతున్న సుంకాల పోరాటం మధ్య దెబ్బతిన్న రెండు దేశాల మధ్య వాణిజ్య చర్చలను భారత్,

2లో

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తోంది..

కీలకమైన జీవోనెం.9పై హైకోర్టు స్టే విధించింది. బీసీ రిజర్వేషన్‌కు సంబంధించి హైకోర్టులో నిన్నటి నుంచి కొనసాగుతన్న వాదనలు ఇవాల్టీతో ముగిసాయి. ఈ క్రమంలో విచారణ చేపట్టిన న్యాయస్థానం జీవో నెం.9పై స్టే విధిచింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి, రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీంతో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. జీవో నెం.9 స్టే నేపథ్యంలో బీఆర్ఎస్ బడా లీడర్లు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలవడానికి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం.

## రైతులకు శుభవార్త.. పంట కొనుగోలుపై మంత్రి తుమ్మల ప్రకటన

ప్రకటించినా.. కొనుగోళ్లు చేసేందుకు ముందుకు రాలేదని చెప్పారు. దీంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి సూచనతో సర్కారే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. గతేడాది కూడా ఇలాగే ఎలాంటి కొనుగోళ్లు జరపకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు రూ.535 కోట్లు ఖర్చు పెట్టి జొన్న పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిందని గుర్తుచేశారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని మంత్రి వివరించారు. సాగు పరిస్థితులు వృద్ధి చెందడంతో సగటున ఎకరాకు 18.50 క్వింటల్ దిగుబడితో మొత్తం 11.56 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి అవుతుందని వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్టు చెప్పారు. ఈ పంటకాలంలో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసిందని పేర్కొన్నారుమార్కెట్లోకి సెప్టెంబర్ 3 వ వారం నుండే మొక్కజొన్న పంట అధికంగా రావడంతో ధరలు తగ్గిపోయాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలు కేంద్రం ప్రకటించిన ఎమ్ఎస్పీ (రూ.2,400/క్వింటల్) కన్నా రూ.441 తక్కువగా రూ. 1,959 ఉందని వివరించారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. 8.66 లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్న పంటను కొనుగోలుకు సర్కార్ పై రూ.2400 కోట్ల భారం పడుతుందని, అయినా రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతు తాను పండించిన మొక్కజొన్న పంటను సమీపంలోని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని వివరించారు.

## నా ఫ్రెండ్‌తో మాట్లాడాను..! ట్రంప్‌తో ఫోన్ కాల్ తర్వాత ప్రధాని మోదీ షాకింగ్ ట్వీట్

అమెరికా సమీక్షిస్తున్నాయని కూడా ప్రధాని అన్నారు.

“నా స్నేహితుడు అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడి చారిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయంపై ఆయనకు అభినందనలు తెలిపాను. వాణిజ్య చర్చలలో సాధించిన మంచి పురోగతిని కూడా సమీక్షించారు. రాబోయే వారాల్లో సన్నిహితంగా ఉండటానికి అంగీకరించారు” అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఒక నెలలోపు ప్రధానమంత్రి మోదీ, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన రెండవ ఫోన్ సంభాషణ ఇది. సెప్టెంబర్ 17న ట్రంప్ ప్రధాని మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినప్పుడు మొదటి కాల్ జరిగింది. 20 అంశాల గాజా శాంతి ప్రణాళిక మొదటి దశకు ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించినట్లు ట్రంప్ చేసిన ప్రకటనను స్వాగతించిన కొన్ని గంటల తర్వాత ప్రధాని మోడీ తాజా సోషల్ మీడియా పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది నిదర్శనమని ప్రధాని అభివర్ణించారు.

గాజా కాల్పుల విరమణ

గురువారం ముందుగా ట్రంప్, గాజాలో శత్రుత్వాన్ని నిలిపివేయడానికి, బందీలు, ఖైదీలను విడుదల చేయడానికి అమెరికా మధ్యవర్తిత్వంలో కుదిరిన శాంతి ఒప్పందం మొదటి దశపై ఇజ్రాయెల్, హమాస్ ఒక ఒప్పందానికి వచ్చాయని ప్రకటించారు. ఇది పాలస్తీనా ఎన్క్లేవ్‌లో యుద్ధం ముగింపును సమర్థవంతంగా గుర్తించే చర్య. ట్రంప్ 20-పాయింట్ల శాంతి ప్రతిపాదన, ప్రారంభ చట్రాన్ని రూపొందించిన ఈజిప్టులో తీవ్రమైన పరోక్ష చర్చల తర్వాత, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి రెండవ వార్షికోత్సవం జరిగిన ఒక రోజు తర్వాత ఈ పురోగతి వచ్చింది.

## స్థానిక సంస్థల ఎన్నికలు.. సీఎం కీలక ఆదేశాలు

కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారుబీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## అన్నపూర్ణ కాలనీ డ్రైనేజీ లైన్ కు నిధులు మంజూరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### – మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, అక్టోబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లో ని అన్నపూర్ణ కాలనీ రోడ్డు నెంబర్- 7 కు నూతన డ్రైనేజ్ లైన్ కు సుమారు 82 లక్షల రూపాయల నిధులు మంజూరైన సందర్భంగా గురువారం మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సంవత్సరాలు వ్యవధిలో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం వచ్చాయని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్ కు పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతురి రాజు గౌడ్, మెరుపుల బాలరాజ్, పర్వతాలు, ముజీబ్, జానీ భాయ్, సురేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, జోష్, ఫసీదుదెన్, మనోహర్, ఉపేందర్ రెడ్డి, కయూమ్, శైలజ, సోనీ, ఇంతయాజ్, లావణ్య, సునీత, జయంతి, సమీర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలని.... గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి గ్రామస్తులు వినతి

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామస్తులు పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని.త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్ ,యాదగిరి గౌడ్, అనిల్, నరసింహ, శ్రీరామ్ రెడ్డి, నర్సింగరావు, సత్యనారాయణ, జితేందర్, రాజేందర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నీ ముందస్తు హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఐక్య ప్రయత్నంలో భాగంగా నిర్వహించబోయిన చలో బస్‌భవన్ కార్యక్రమానికి ముందు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్టీసీ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా నిర్వహించబోయిన చలో బస్‌భవన్ కార్యక్రమాన్ని పోలీసులు నిరోధించడం ప్రజాస్వామ్యానికి భారీ ఆడ్డుకట్ట అని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనపుడు రాజ్యాంగబద్ధమైన మార్పుల కోసం శాంతియుతంగా తమ హక్కులను వినిపించే హక్కు కలిగి ఉన్నారని, దానిపై నిషేధాలు వేయడం అన్యాయం అని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరిపాలనకు ఓ ఉదాహరణగా మారిందని, ప్రజలు ఇప్పటికే ఈ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు.ఎన్ని నిర్బంధాలు చేసినా ప్రజలకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## నేడు ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా

**ఉప్పల్, అక్టోబర్ 9 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారీ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ తెలియజేశారు. నిర్మాన్ సంస్థ ఆధ్వర్యంలో దాదాపుగా 15 నుంచి 20 కంపెనీలు కళాశాలలో జాబ్ మేళాను నిర్వహిస్తాయని ఉప్పల్, మల్కాజ్గిరి జిల్లా లో నివసిస్తున్న ఇతర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కళాశాలలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ జాబ్ మేళా ఈ నెల 10 అక్టోబర్ 2025 , 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థిని, విద్యార్థులు తప్పకుండా హాజరై ఉద్యోగం పొందాలని ఈ జాబ్ మేళాకు 18 వేల నుంచి 35 వేల వరకు నెల జీతం గా కంపెనీలు ప్రకటించాయని తెలియజేశారు. సాఫ్ట్వేర్ కంపెనీలతోపాటు బ్యాంకింగ్ మరియు ఎడ్యుకేర్ సంబంధించిన కంపెనీలు వస్తున్నందున ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, ఉద్యోగం కోసం ఎదురుచూసే ఆశావహులు నేడు 10 గంటలకు జరిగే జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని తెలియజేశారు ఏమైనా సందేహాలు ఉంటే కళాశాల ప్లేస్మెంట్ కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య 905982 3318 ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్స్ రవి ప్రసాద్ , డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ డాక్టర్ విశ్వనాథ్ కుమార్ గీత డాక్టర్ శ్రీనివాస్ రావు డాక్టర్ డాక్టర్ సాగర్ పాల్గొన్నారు.




## ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు పోర్టు ఆధారిత పరిశ్రమలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు వేగవంతంగా భూసేకరణ

### 515 ఎకరాలకు అవార్డు పాస్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నమస్తే హైదరాబాద్ :** పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం అన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మొత్తం 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 515 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ మన ప్రాంతాల అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుందనీ అన్నారు.

భూములు కోల్పోయిన వారికి భరోసా

పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది. గతంలో 397 ఎకరాలకు అవార్డు పాస్ చేయగా, తాజాగా మరో 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. మొత్తం 515 ఎకరాలకు అవార్టు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు.

మన గ్రామాల సమగ్ర అభివృద్ధి ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి



కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. కరేడు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోందని ఆయన అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులనీ గెలిపించుకోవాలి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు గురువారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి ధర్మపురం తండాల గ్రామపంచాయతీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో,ఉమ్మడి ధర్మపురం తండా గ్రామాల అధ్యక్షులు మండల,ఎస్టీ,సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఉప్పుల సురేష్ బాబు, బోనగిరి యాకస్వామి, ఓడపల్ల రవి తోటకూరి పాండుకృష్ణ బానోతు రామచంద్రు ఎన్ ఐ సి యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నూరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్ కి హాజరైన మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అభిప్రాయాలు మేరకు ఎంపీటీసీ,సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేస్తామని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని,గ్రామ అభివృద్ధికై ఎల్లవేళలా కష్టపడుతున్న అభ్యర్థిని గుర్తించి స్వతంత్ర అభ్యర్థులుగా ప్రకటిస్తామని,కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ప్రతీ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని,అభ్యర్థుల గెలుపుకై ప్రతీ ఒక్కరు ఒక్కొక్క సైనికుల పనిచేసి గెలిపించుకోవాలని,కడవెండి ఎంపిటిసి రిజర్వేషన్ ఎస్టి మహిళకి రావడంతో ఐదుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారని,ఐదుగురి పేర్లు రేపటిలోగా పరిశీలన చేస్తామని వెల్లడించారు.పెద్ది వర్గం నుండి ఇండిపెండెంట్ ఎంపిటిసి అభ్యర్థులుగా మూడ సంగీత,అజ్మీర వినోద,లకావత్ మౌనిక,మూడ రజిత,ధరావత్ స్వరూప పోటీలో ఉన్నారని తెలిపారు.

## మహేశ్వరం మృతికి సంతాపం తెలిపిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**ఆల్విన్ కాలనీ124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పిజేఆర్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు సుధాకర్ తండ్రి జి.మహేశ్వరం(79) ఇటీవల స్వర్గస్తులు అయ్యారు. గురువారం దశ దిశ కర్మ సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా పెద్దపల్లి గ్రామంలోని మహేశ్వరం కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. మజర్, మహేష్, బషీర్, ఖలీమ్, వెంకట్, ధర్మారావు, లింగప్ప తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా ను ముందస్తు అరెస్ట్ చేసిన కె పి హెచ్ బి పోలీసులు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఛలో బస్ భవన్ ఉద్యమంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరాని పోలీసులు ఆయన నివాసంలోనే ముందస్తు అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు పాతూరి గోపీ, రాజేష్ రాయ్, దినేష్ నాయుడులను కూడా అరెస్ట్ చేసి, కె పి హెచ్ బీ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ప్రజల సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తే హక్కును అణగదొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పార్టీ నాయకులు విమర్శించారు.

ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం....ఇద్దరు అరెస్ట్




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గచ్చిబౌలిలోని నానక్ రామ్ గూడలో నాటుసారాను ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం దాడులు నిర్వహించిన అధికారులు నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.. గచ్చిబౌలి నానక్ రామ్ గూడలో నాటుసారా అమ్మకాలపై పక్కా సమాచారం అందుకున్న అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.కిషన్ సింగ్,అతని భార్య రేఖ భాయ్ లను అరెస్ట్ చేశారు. ధూల్ పేట్ కి చెందిన రాధికా బాయ్, శంకర్ లు నానక్ దూల్ పేట లో నాటుసారా తయారు చేసి కిషన్ సింగ్,అతని భార్య రేఖ భాయ్ లకు విక్రయించారు.వీరు నానక్ రామ్ గుడాలో లీటర్ నాటుసారా రూ. 4 వందలకు అమ్ముతున్నట్లు తెలిపారు.వీరిని ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. నిందితుల దగ్గర నుంచి పది లీటర్ల నాటు సారా, స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఔషపూర్ లో వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి



**ఘట్కేసర్ అక్టోబర్ 9 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔషపూర్ లో వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఘట్కేసర్ ఎస్హెచ్ఓ బాలస్వామి. బాలస్వామి మాట్లాడుతూ టూవీలర్ వాహనదారులు హెల్మెట్ కంపల్సరిగా ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ కంపల్సరిగా వేసుకోవాలని, ప్రతి ఒక్కరు వారి యొక్క బండి పేపర్లు ఫోన్లో గాని పేపర్ రూపంలో గాని ఎల్లప్పుడూ తమ వద్ద ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హీన, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ సందర్శించిన ప్రముఖ దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన



**ఉప్పల్, అక్టోబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** స్నేహితులతో కలిసి నాగార్జునసాగర్ ను ప్రముఖ చలనచిత్ర దర్శకుడు త్రినాథ్ రావు నక్కిన, మిత్రులు రామంతాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం రవి, రచయిత విక్రాంత్ శ్రీనివాస్, రియల్టర్ రాజేష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ గేట్లు ఎత్తిన అద్భుత దృశ్యాలను వీక్షించి తమకు ఆనందం కలిగిందన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద రాతి ఆనకట్టలలో ఒకటైన నాగార్జునసాగర్ గేట్లు ఎత్తడం ఒక విస్మయం కలిగించే సంఘటన అని పేర్కొన్నారు. అయితే సందర్శకులు జాగ్రత్తలు



పాటించాలని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సూచిస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీంకోర్టుకు శ్రీధర్ రావు



న్యూఢిల్లీ, అక్టోబరు 9 ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై అనేక దారుణాలకు పాల్పడ్డారని బాధితుడు ఎస్.శ్రీధర్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైటెక్ సిటీలోని పెట్రోల్ పంపునకు సంబంధించి టీవీ యాంకర్ సాంబశివరావుతో ఉన్న వివాదాల్లో జోక్యం చేసుకుని తనను నిర్బంధించి రూ. 15 కోట్లు బలవంతంగా వసూలు చేశారని తన పిటిషన్‌లో శ్రీధర్‌రావు తెలిపారు. రూ.15 కోట్లలో రూ.13 కోట్లు బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసేందుకు ఉపయోగించగా, మిగతా రూ. 2 కోట్లను టీవీ యాంకర్ సాంబశివరావు తన వద్ద ఉంచుకున్నారని వివరించారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు బంధువైన రవీందర్ రావుతో ఉన్న వివాదాల మూలంగా ఎస్ఐబీ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ద్వారా మాజీ డీఎసపీ ప్రణీత్ కుమార్ ఆధ్వర్యంలో తనపై నిరంతర నిఘా వేసి ఫోన్లు ట్యాప్ చేశారని ఆయన తెలిపారు. డబ్బులు చెల్లించినప్పటికీ ప్రభాకర్‌రావు పలుకుబడి మూలంగా తనపై క్రిమినల్ చర్యలు కొనసాగించారని, ఇందుకు బీఆర్ఎస్ నేతల ఒత్తిడి కూడా కారణమని పేర్కొన్నారు. ఎస్ఐబీ చీఫ్‌గా వందలాది వ్యక్తుల వివరాలు అక్రమంగా సేకరించారని, అధికార పార్టీకి సహాయపడేందుకు టెలిఫోన్ సంభాషణలను అడ్డుకుని సమాచారం సేకరించారని, అందులో తన ఫోన్ కూడా ఉందని శ్రీధర్ రావు తన పిటిషన్‌లో వివరించారు. డబ్బులు ముట్టచెప్పినప్పటికీ తనపై దురుద్దేశంగా క్రిమినల్ నేరారోపణలు మోపి వేధించారని, మరింత మొత్తం చెల్లించడానికి ఒప్పుకోకపోతే 2021 నవంబర్ 9 నుంచి 18 వరకు వివిధ పోలీస్ స్టేషన్లలో 11 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. తనకు హైకోర్టు మధ్యంతర రక్షణ కల్పించినప్పటికీ చిక్కబల్లాపూర్ వద్ద బెంగళూరు–హైదరాబాద్ హై వేపై అరెస్టు చేశారని చెప్పారు. ఆరోపణల తీవ్రత రీత్యా ప్రభాకర్ రావుకు బెయిల్ లభించేందుకు ఏ మాత్రం అర్హత లేదని ఆయన వాదించారు.

## టాస్క్‌ల పేరిట ఎర... ఐటీ ఉద్యోగికి 54 లక్షల టోకరా

పటాన్‌చెరు, అక్టోబరు 8 ఉన్నత విద్య అభ్యసించి ప్రముఖ సంస్థలో పని చేస్తున్న ఓ ఐటీ ఉద్యోగి అదనపు ఆదాయానికి ఆశపడి సైబర్ నేరగాళ్ల మాయకు బలయ్యాడు. బ్రాండెడ్ వస్తువులకు రేటింగ్ ఇస్తే పెద్ద మొత్తంలో కమీషన్ ఇస్తామంటూ ఎర వేసి టాస్క్‌ల పేరిట ఓ సైబర్ నేరా ముఠా ఆడిన ఆటకు ఏకంగా రూ.54 లక్షలు పోగొట్టుకున్నాడు. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హెచ్‌సీఎల్ సంస్థలో ఐటీ ఉద్యోగి అయిన బాధితుడు పటాన్‌చెరు ప్రాంతంలో నివాసముంటున్నాడు. సదరు ఐటీ ఉద్యోగి వాట్సాపకు సెప్టెంబరు19న గుర్తు తెలియని ఓ నెంబర్‌ను మెసేజ్ వచ్చింది. తాము పంపిన ఆన్‌లైన్ లింక్ ఓపెన్ చేసి అందులోని బ్రాండెడ్ వస్తువులకు రేటింగ్ ఇస్తే ఆ టాస్క్‌లకు బదులుగా పెద్ద మొత్తంలో కమీషన్ ఇస్తామని ఆ మెసేజ్ సారాంశం. దీంతో బీ–ఏజియోమాల్ టాస్క్–653 పేరిట ఆ మెసేజ్‌లో ఉన్న టెలీగ్రామ్ లింక్‌ను బాధితుడు క్లిక్ చేసి అందులో చేరాడు. అందులో సూచించిన రెండు టాస్క్‌లు పూర్తి చేశాడు. ఆ వెంటనే బాధితుడి బ్యాంకు ఖాతాలో రూ.5వేలు జమ అయ్యాయి. దీంతో అత్యాశకు లోనైన బాధితుడు మరిన్ని టాస్క్‌లు చేసేందుకు సిద్ధమవ్వగా... టాస్క్‌లు కొనుగోలు చేయాలని సైబర్ మాయగాళ్లు బదులిచ్చారు. దీంతో తొలుత రెండు టాస్క్‌ల కొనుగోలుకు బాధితుడు పేటీఎమ్ ద్వారా రూ.12,500 చెల్లించాడు. ఆ టాస్క్‌లకు సంబంధించిన ఆదాయం ఖాతాలో కనిపిస్తుండడంతో నమ్మిన బాధితుడు టాస్క్‌ల కొనుగోలు పేరిట విడతల వారీగా రూ.7,14,180 సైబర్ నేరగాళ్లు చెప్పిన విధంగా ఆన్‌లైన్‌లో బదిలీ చేశాడు. ఆపై, క్రెడిట్ స్కోర్ కోసం రూ. 5లక్షలు, అదనపు కమీషన్ కోసం వీఐపీ చానల్ తెరిచేందుకు రూ.6లక్షలు, నగదు విత్‌డ్రాకు మరో రూ.12లక్షలు ఇలా మొత్తంగా బాధితుడు రూ.54,67,488లు సైబర్ ముఠాకు చెల్లించాడు. ఈ మొత్తం లాభంతో కలిపి రూ.70లక్షలు అని ఖాతాలో చూపిస్తుండగా వాటిని విత్‌డ్రా చేసుకునేందుకు బాధితుడు ప్రయత్నించగా.. విత్‌డ్రా చేయాలంటే మరో రూ.8లక్షలు చెల్లించాలని సైబర్ ముఠా బదులు ఇచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సాయం కోసం సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. కాగా, సులువుగా డబ్బు సంపాదించాలనే అత్యాశతో సైబర్ ముఠాల మాయలో పడవద్దని ప్రజలకు పటాన్‌చెరు సీఐ రాజు సూచించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

### మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు నల్ల శ్రీరాములు





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):**పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం నీర్మాల ,రామరాజు పల్లి గ్రామాల ఎంపీటీసీ పరిధిలోని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిని మనమంతా కష్టపడి గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి నాయకులు కార్యకర్తలు ఎంపీటీసీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని, నిర్మల. రామరాజు పల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకురాలు,యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**నమస్తే హైదరాబాద్,అక్టోబర్ 9 (ధర్మసాగర్):**ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె శ్రీధర్ రావు గారిని ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో

ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ

ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ,

బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ప్రతాప్ మాదిగ,

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ,

విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచెర్ల బాబు మాదిగ,

ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఎండి శామీశోద్దీన్,

మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ,

ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గొల్లపెల్లి అనిల్ మాదిగ,

మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, బొక్క ప్రేమ్మాదిగ, నక్క ప్రవీణ్ మాదిగ, గబ్బేట సిద్దు మాదిగ, గంగారపు ప్రదీప్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీతోనే బీసీలకు అన్యాయం



కాగజ్‌నగర్, అక్టోబరు 9: కాంగ్రెస్, బీజేపీ వైఖరీతోనే బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలోన తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 9పై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడంతో రాష్ట్రంలోని బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీతో కలిసి బీసీలకు మోసం చేశారని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ ఆరు నెలలుగా ఈ జీవోకు ఎందుకు ఆమోదం తెలుపలేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్ మీద అక్రమ కేసులు పెట్టడానికి తెచ్చిన జీవోలు, రేవంత్‌రెడ్డి లాభం చేకూర్చే జీవోలు, కాళేశ్వరం కమిషన్‌కు సంబంధించి అన్ని అంశాలపై వెంటనే ఆమోదం ఎలా తెలిపారని ప్రశ్నించారు. బీసీలకు లాభం చేకూర్చే జీవోపై ఎందుకు ఆమోదం తెలుపలేదని చెప్పారు. తెలంగాణలో బీసీలంతా ఓట్లేసి గెలిపించిన 8 మంది బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీసీలకు న్యాయం చేసే బిల్లువిషయంలో ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకరావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతా తెలిసి కోర్టులో విచారణ జరుగుతుండగా, ఎన్నికల నోటిఫకేషన్ విడుదల చేయడం వెనుక రాజకీయ కుట్ర ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, సీనియర్ ఉద్యమ కారుడు కొంగ సత్యనారాయణ, సలీం, మినాజ్, గోలేం వెంకటేష్, షాకీర్, పోశం, అతియాబాను లహెంచు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో బస్ భవన్ కు వెళ్లిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఉప్పల్, అక్టోబర్ 9 ( నమస్తే హైదరాబాద్):** ఆర్టీసీ బస్సు చార్జీలను పెంపు నిరసిస్తూ కేటీఆర్, పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నుండి ఆర్టీసీ బస్సులో నాయకులు, కార్యకర్తలు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ తో కలిసి బస్సు భవన్ కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన బస్సు టికెట్ రేట్ల పెంపుపై ప్రయాణికులతో మాట్లాడారు.కేసీఆర్ ఆర్టీసీని లాభాల బాట పట్టించాలని ఆర్టీసీలో కార్గోను ప్రారంభించారని గుర్తు చేశారు. దానివల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి 100 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.

కానీ ఆ కార్గో మీద కూడా రేవంత్ రెడ్డి కన్ను పడ్డదని, అడ్డికి పావుసేరుకు ఆ కార్గోను కూడా అమ్మడానికి చూస్తున్నాడని ఆరోపించారు.కమిషన్లు దంచుడు కాదు, పేదల కోసం పని చెయ్యి రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అడ్డగోలుగా పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

బస్సు భవన్ చేరుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని పేద మధ్య తరగతి ప్రజల పక్షాన బస్ భవన్ లో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ దళిత సి.జె.ఐ. గావాయ్ పై జరిగిన దాడిని కండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**దళితుల పై దాడులు చేయటం సరైనది కాదు సిగ్గుచేటుగా భావిస్తున్నాం**

**బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు**



**ధర్మసాగర్, అక్టోబర్ 9 (నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎమ్మార్పీఎస్

మండల అధ్యక్షులు

సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో దళితుల పై అనేక రకాలుగా దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యచారాలు జరుగుతున్నాయని కాని ప్రభుత్వాలు, పాలకులు మాత్రం చూసి చూడనట్లుగ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహారిస్తున్నారు అందుకు నిదర్శనమే మొన్నటికి మొన్న ఇద్దరి దళితుల పై జరిగిన దాడులు ఖండిస్తున్నామని అన్నారు

ఖండిస్తున్నామని అన్నారు


మరియు తెలంగాణ రాష్ట్రంలో దళిత మంత్రి అడ్లురి లక్ష్మణ్ గార్ల పై మాటల దాడి జరిగినది

కావున నిత్యం భారత దేశంలో ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి పైకి మాత్రం దళితులకు అన్నీ ఉన్నాయి అంటున్నారు కాని దాడులు మాత్రం తప్పడం లేదు కావున ఈ యొక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై దాడులు జరగకుండా బలమైన చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పొడిశెట్టి ఎమ్మార్పీఎస్ ప్రతాప్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ఎండి శంషుద్దీన్, ఎమ్మార్పీఎస్ మండల ఎమ్మార్పీఎస్ఉపాధ్యక్షులు సింగాపురం పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గొల్లపల్లి అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, బొక్క ప్రేమ్, నక్క ప్రవీణ్, గబ్బెట సిద్దు, గంగారపు ప్రదీప్, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ఎల్ నివేదిక సమర్పణకు సమయమివ్వండి

### 'ట్యాపింగ్' కేసులో సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కారు విజ్ఞప్తి



న్యూఢిల్లీ, అక్టోబరు 9 ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎసఎల్) నివేదిక సమర్పించేందుకు సమయం ఇవ్వాలని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం విన్నవించింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ద్విసభ్య ధర్మాసనం.. కేసు విచారణను వాయిదా వేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబీ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, దీనిలో అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ప్రధాన నిందితుడని 2023లో కేసు నమోదైంది. ఈ క్రమంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ముందస్తు బెయిల్ ఇస్తేనే భారతదేశానికి తిరిగొస్తానని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. న్యాయస్థానం తిరస్కరించింది. ఈ తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ (ఇంటరిమ్ ప్రొటెక్షన్) కల్పించడంతో ఆయన దేశానికి వచ్చి సిట్ విచారణకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ పిటిషన్ మరోసారి బుధవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. తెలంగాణ సర్కారు తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదించగా.. ప్రభాకర్ రావు తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు హాజరయ్యారు. అయితే, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఎఫ్ఎసఎల్ నివేదిక వచ్చిందని, దాన్ని సమర్పించేందుకు వారం సమయం ఇవ్వాలని సర్కారు తరఫు న్యాయవాదులు కోరడంతో కేసును ధర్మాసనం 14వ తేదీకి వాయిదా వేసింది.

## జైళ్లల్లో నిఘా లోపం!

**సీసీ కెమెరాలున్నా నిరుపయోగం**

**కంట్రోల్ రూంలో సరిపోను మానిటర్లూ లేవు**

హైదరాబాద్, అక్టోబరు 9 కరుడుగట్టిన నేరగాళ్లు, సంఘ విద్రోహులు రిమాండ్ ఖైదీలుగా ఉండే జైళ్లలో నిఘా వ్యవస పటిష్ఠంగా ఉండాలి. నేరస్థుల ప్రతి కదలికను గమనించేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలి. కానీ రాష్ట్ర జైళ్లల్లో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. నిఘాలోపాన్ని ఆసరాగా చేసుకుని ఖైదీలు జైళ్ల నుంచి తప్పించుకుని పారిపోవడం, పారిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవల చర్లపల్లి కేంద్ర కారాగారం నుంచి ఓ ఖైదీ పట్టపగలు జైలు సిబ్బంది కళ్లుగప్పి జైలు గోడ దూకి తప్పించుకుని పారిపోయాడు. జైలుకు వచ్చిన కేవలం రోజుల వ్యవధిలోనే భద్రతా లోపాలు, లోటుపాట్లు గుర్తించిన ఖైదీ పరిస్థితులు అనుకూలంగా మార్చుకుని తప్పించుకున్నాడు. ఖైదీ పారిపోయిన విషయం తీరిగ్గా గుర్తించిన జైలు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పారిపోయిన ఖైదీని వెతికి పట్టుకొచ్చారు. ఈ ఘటన జరిగిన రోజుల వ్యవధిలోనే అదే జైల్లో మరో ఖైదీ కనిపించకుండా పోవడం జైలు అధికారుల్ని ఉరుకులు పరుగులు పెట్టించింది. అయితే జైలు ఆవరణ మొత్తం వెతికే క్రమంలో నిరుపయోగంగా ఉన్న ఓ భవనంలో ఖైదీ తీరిగ్గా పడుకుని ఉండటం గుర్తించి అంతా ఊపిరి పీల్చుకున్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఇలాంటి వరుస ఘటనలు కేవలం అక్కడి భద్రతనే కాదు.. రాష్ట్ర జైళ్ల శాఖ పనితీరు కూడా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాగా నిఘా లోపా న్ని ఆసరాగా చేసుకుని ఖైదీలు తప్పించుకుని పారిపోవడం కొత్తేమీ కాదు. గతంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ జైలు నుంచి రాజేశ్ అనే ఖైదీ తప్పించుకుని పారిపోయాడు. అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న రాజేశ్ జైలు ఆవరణలో పనిచేస్తున్న సమయంలో జైలు సిబ్బంది కళ్లుగప్పి తప్పించుకునిపారిపోయాడు. మరో ఘటనలో వరంగల్ జిల్లాలోని పరకాల సబ్ జైలు నుంచి పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న మహమ్మద్ పాషా తప్పించుకున్నాడు. నిఘా లోపం, సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించిన పాషా జైలు ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని చెత్త బయట పడేసే నెపంతో తప్పించుకుని పారిపోయాడు. జైళ్లల్లో సీసీ కెమెరాలు కేవలం అలంకారప్రాయంగా మారాయి. చర్లపల్లి కేంద్ర కారాగారంలో సుమారు 200లకుపైగా సీసీ కెమెరాలు ఉన్నట్లు సమాచారం. వాటి పర్యవేక్షణకు ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినా.. కేవలం 9 మానిటర్లు మాత్రమే ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారు. కంట్రోల్ రూంలో సిబ్బందికి సైతం సాంకేతికంగా పెద్దగా పరిజ్ఞానం లేకపోవడంతో అక్కడ అలంకారప్రాయంగా విధులు నిర్వహిస్తున్నారు.

# మెడికల్ కాలేజీలపై వైసీపీకి హైకోర్ట్ షాక్..



అమరావతి, అక్టోబర్ 9: పీపీపీ మెడికల్ కాలేజీల నిర్ణయాలపై హై కోర్టుకు వెళ్లిన వైసీపీ బొక్క బోర్లా పడింది. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మాణంపై ప్రభుత్వ వాదనను న్యాయస్థానం సమర్థించింది. ప్రభుత్వం విధానం సరైనదే అంటూ వ్యాఖ్యానించింది. మెడికల్ కాలేజీలపై వైసీపీ ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు వ్యాఖ్యలు కీలకంగా మారాయి. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేంటి అని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చలో నర్సీపట్నం నేపథ్యంలో కోర్టు కామెంట్లు.. వైసీపీని డిఫెన్సులోకి నెట్టినట్లైంది.పార్వతీపురం మెడికల్ కాలేజీ పీపీపీ విధానంలో చేపట్టడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. ఐదేళ్ల పాలనా కాలంలో పార్వతీపురం మెడికల్ కాలేజీకి వైసీపీ అసలు టెండర్లే పిలవని వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మెడికల్ కాలేజీల నిర్మాణం 13 శాతం మాత్రమే పూర్తి అయ్యిందని వీడియోలు, ఆధారాలతో సహా అధికార పక్షం, ప్రభుత్వం బయటపెట్టింది.ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీల కోసం కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రుషి కొండ ప్యాలెస్ కోసం రూ. 500 ఖర్చు పెట్టారని జగన్‌పై టీడీపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. మరణించిన డాక్టర్ సుధాకర్ కుటుంబానికి క్షమాపణలు చెప్పాలంటూ నర్సీపట్నంలో జగన్‌ను దళిత సంఘాలు టార్గెట్ చేశాయి. మెడికల్ కాలేజీల వ్యవహారంలో ప్రభుత్వాన్ని టార్గెట్ చేయబోయి తామే టార్గెట్ అయ్యే పరిస్థితిలోకి వెళ్లింది వైసీపీ.

# తూమాటి యలమందను పరామర్శించిన కోడెల శివరాం



**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి నియోజకవర్గంలో నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలో తెలుగు యువత నాయకులు తుమాటి యలమంద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు కార్యకర్తలా ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం నివాసానికి వెళ్లి అతనిని పరామర్శించి ధైర్యం నింపారు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు

# అటవీశాఖ అడిగితేనే చేస్తున్నాం

**బర్డ్ ఫ్లైట్ డైవర్టర్ల ఏర్పాటుపై విద్యుత్ శాఖ వివరణ**

**2022 మార్చి తర్వాత బట్టమేక పక్షి జాడలేదన్న అటవీశాఖ**

**అయినా దాన్ని రక్షించాలని కోరడం వెనుక మతలబు ఏమిటో?**

అమరావతి, అక్టోబరు 9 నంద్యాల జిల్లా రోళ్లపాడు వైల్డ్ లైఫ్ శాంక్చురీలో గ్రేట్ ఇండియన్ బస్టర్డ్(బట్టమేక పక్షి)ని రక్షించాలని అటవీశాఖ అధికారులు కోరినందునే తాము బర్డ్ ఫ్లైట్ డైవర్టర్లను ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచామని విద్యుత్ శాఖ అధికారులు వివరణ ఇచ్చారు. 'జాడలేని పక్షి రక్షణ పేరిట రూ.7 కోట్లు భక్షణ' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనంపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సుప్రీంకోర్టు సూచనలు.. వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఐఐ) సర్వేల ఆధారంగా ఆత్మకూరులోని ప్రాజెక్టు టైగర్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ తమను బర్డ్ ఫ్లైట్ డైవర్టర్లను ఏర్పాటు చేయాలని కోరారని, ఆ మేరకు తాము టెండర్లు పిలిచామని విద్యుత్ శాఖ పేర్కొంది. అయితే డబ్ల్యూఐఐ సర్వేలు నిర్వహించి బట్టమేక పక్షి అంతరించిపోయే దశలో ఉందని, అవి అంతరించిపోవడానికి హైటెన్షన్ తీగలు కారణమని పేర్కొనడం వరకు వాస్తవం. సుప్రీంకోర్టు బట్టమేక పక్షిని రక్షించాలంటూ పేర్కొనడం వాస్తవం. కానీ, అసలు రోళ్లపాడు వైల్డ్ లైఫ్ శాంక్చురీలో బట్టమేక పక్షి జాడ లేదని డబ్ల్యూఐఐ తన నివేదికలో పేర్కొన్న విషయాన్ని అటు అటవీశాఖ, ఇటు విద్యుత్ శాఖ అధికారులు ఎందుకు విస్మరించారన్న ప్రశ్నకు సమాధానం లేదు. సాక్షాత్తు అటవీశాఖ అధికారుల నివేదికల్లోనే 2022 మార్చి తర్వాత రోళ్లపాడు వైల్డ్‌లైఫ్ శాంక్చురీలో బట్టమేక పక్షి జాడ లేదని పేర్కొన్న అంశాన్ని మరుగుపర్చి, ఆ పక్షులను



రక్షించాలంటూ విద్యుత్‌శాఖ అధికారులకు లేఖ రాయడం వెనుక ఉద్దేశం ఏమిటనేది అంతుచిక్కడం లేదు. బట్టమేక పక్షి రక్షణ ముసుగులో కోట్లాది రూపాయలు దండుకోవడమే పరమావధిగా అధికారులు డైవర్టర్లను తెరపైకి తెచ్చారన్నది వాస్తవం. పైగా రోళ్లపాడు శాంక్చురీ 6 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటే అసలు జాడే లేని పక్షిని రక్షించేందుకు 30 కిలోమీటర్ల వ్యాసార్థం మేరకు ఉన్న హైటెన్షన్ తీగలకు డైవర్టర్లను బిగించడం ఏమిటి? 30 కిలోమీటర్ల వ్యాసార్థం అంటే సుమారు 2828.52 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న హైటెన్షన్ తీగలకు డైవర్టర్లను బిగిస్తారన్న మాట. అసలు బట్టమేక పక్షి ఉందో లేదో నిర్ధారణ చేయకుండా దాని రక్షణ పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి



అమరావతి, అక్టోబరు 9: ప్రభుత్వంలో ఉన్నప్పుడు నర్సీపట్నంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీ పనులపై నాడు కనీసం సమీక్షించకుండా, పనులు వేగవంతం చేయాలని ఆదేశించిన మాజీ సీఎం జగన్.. ఇప్పుడు ఆ ప్రాంతంలో పర్యటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. 16 నెలల తర్వాత చేపట్టిన ఈ పర్యటన ద్వారా వాస్తవాల్ని తెలుసుకుని ఆయనలో కనువిప్పు కలిగితే ఎంతగానో సంతోషిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్‌కు తానడిగే పది ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. 'పులివెందుల మెడికల్ కాలేజీ పట్ల శ్రద్ధ కనబరిచి నర్సీపట్నం, పార్వతీపురం కాలేజీల నిర్మాణాలను ఎందుకు నిర్లక్ష్యం చేశారు? నర్సీపట్నం కాలేజీలో 2025-26లో 150 ఎంబీబీఎస్ ప్రవేశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారా? లేదా? ఆ మేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, అధికారం నుంచి వైదొలగే నాటికి కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే వెచ్చించడం ఎంతవరకు సబబు? మీ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు సబబా? మీ నిర్వాకంతో కుదేలైన నర్సీపట్నం వైద్య కళాశాల నిర్మాణానికి కూటమి ప్రభుత్వాన్ని ఏ విధంగా బాధ్యుల్ని చేస్తారు? తదితర ప్రశ్నలకు బహిరంగంగా స్పందించి, నర్సీపట్నం వైద్య కళాశాల, ఇతర కళాశాలల నిర్మాణం విషయంలో చర్చకు అంగీకరించాలని మాజీ సీఎం జగన్ రెడ్డికి మంత్రి సత్యకుమార్ సవాల్ విసిరారు.

# విపత్తుల్లో.. నిశ్చింతగా పక్కాప్రణాళికతో విపత్తుల శాఖ అభివృద్ధి







**కొత్త ఫైర్ స్టేషన్లు.. ఫైరింజన్లు, పరికరాలకు నిధులు**

**సిబ్బందికి అంతర్జాతీయస్థాయి శిక్షణ**


**అమరావతిలో అధునాతన కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు**

అగ్ని ప్రమాదాలు జరిగితే... వరదలు సంభవిస్తే.. ఇంకా అనుకోని ఘటనలు జరిగితే మనకు వెంటనే గుర్తొచ్చేది.. విపత్తుల నిర్వహణ శాఖ. దానిలో భాగమైన అగ్నిమాపక శాఖ. హారన్ మోగించుకుంటూ రోడ్డుపై నీళ్ల కారు వెళ్లిందంటే.. ఎక్కడో అగ్ని ప్రమాదం జరిగిందని అంతా అనుకుంటాం. ఆ ప్రమాదం గురించిన ఆలోచనలే మనలో మెదులుతూ ఉంటాయి. ఆ వాహనం... సం బంధిత శాఖ అంతలా సమాజంతో పెనవేసుకుపోయాయి. దీంతోపాటు వరదలు, ఉప్పెనలు సంభవించినప్పుడు విపత్తుల నిర్వహణ శాఖ స్పందించి రంగంలోకి దిగుతుంది. అటువంటి శాఖను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో కొత్తగా ఫైర్ స్టేషన్లు నిర్మించి, పాతవాటికి మరమ్మతులు చేయించి, కొత్తగా ఫైరింజన్లు కొనుగోలు చేసి, సిబ్బందికి అధునాతన శిక్షణ ఇచ్చి, ఆధునిక పరికరాలు సమకూర్చి విపత్తుల నిర్వహణను పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమయ్యింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైన నిధులు కూడా విడుదల చేసింది. ఈమేరకు రూ.252.87కోట్ల నిధుల విడుదలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మొదటి విడతలో రూ.62.92కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.. మిగతా మూడు విడతల నిధులకు పాలనాపరమైన అనుమతులు ఇవ్వడంతో అగ్నిమాపక శాఖలో అభివృద్ధి పరుగులు తీయనుంది. ఆధునిక ఫైర్‌స్టేషన్లు, ఫైరింజన్లు రాష్ట్రంలో తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాల్లో అగ్నిమాపక స్టేషన్ల ఆవశ్యకతను గుర్తించిన ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అందులో అత్యవసరమైన ప్రాంతాల్లో రూ.75.82కోట్ల ఖర్చుతో ఫైర్ స్టేషన్లు నిర్మించబోతున్నారు. ఎలాంటి ప్రమాదాన్నైనా నివారించగలిగే అధునాతన ఫైరింజన్లు కొనుగోలు చేయనున్నారు. ప్రస్తుతం అగ్నిమాపక శాఖలో ఉన్న ఫైరింజన్లలో ఎక్కువగా కాలం చెల్లినవే ఉన్నాయి. వాటి స్థానంలో అడ్వాన్స్ ఫైరింజన్లు కొనుగోలు చేస్తున్నారు. నీటితోపాటు ఎమర్జెన్సీ లైటింగ్, జనరేటర్, వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు బోట్లు ఇలా రెస్క్యూ టీమ్‌కు అవసరమైనవి అన్నీ ఇందులో ఉంటాయి. ఇటీవల విశాఖపట్నం, పరవాడ పరిశ్రమల్లో జరిగిన అగ్ని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని హజ్మత్ (హజార్డస్ మెటీరియల్) వాహనాన్ని కూడా సమకూర్చుకొంటున్నారు. ఇందులో నీటితోపాటు ఫోమ్, పౌడర్, కార్బన్ డయాక్సైడ్ ఉంటాయి. అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా రిస్క్యూ చేయాలనే దానిపై మన రాష్ట్రంలో కొన్నేళ్లుగా థియరిటికల్ శిక్షణ తప్ప క్షేత్రస్థాయిలో లేదు. రాష్ట్ర విభజన తర్వాత మనకు శిక్షణా కేంద్రం లేకపోవడంతో అప్పుడప్పుడు పారిశ్రామిక వాడ ల్లో ప్రదర్శన చేయడం మినహా సరైన శిక్షణ లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు అంతర్జాతీయ స్థాయి శిక్షణా కేంద్రాన్ని నిర్మించబోతున్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు పారిశ్రామికవాడల్లో ఎలా నివారించాలి.. కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లో ఎలా కట్టడి చేయాలి, అపార్ట్‌మెంట్లు, ఆస్పత్రులు, విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు, ఫంక్షన్ హాళ్లు ఇలా ప్రతిచోటా ఎటువంటి మెళకువలు అవలంబించాలనే దానిపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. సెంట్రల్ కమాండ్ కంట్రోల్..ప్రతి ఫైరింజన్‌కూ కెమెరా

రాష్ట్రంలో ఎక్కడ ప్రకృతి విపత్తు, అగ్ని ప్రమాదం సంభవించినా ఫైర్ స్టేషన్‌కు ఫోన్ కాల్ వచ్చిన వెంటనే కమాండ్ కంట్రోల్‌కు చేరేలా అమరావతిలో అధునాతన కమాండ్ కంట్రోల్ భవనాన్ని నిర్మించబోతున్నారు. అమరావతిలో రెండెకరాల విస్తీర్ణంలో రూ.22కోట్లతో నిర్మించే ఈ కమాండ్ కంట్రోల్ భవనం నుంచి రాష్ట్రంలోని అన్ని ఫైరింజన్లకు జీపీఎసతోపాటు కెమెరాతో అనుసంధానిస్తారు. దీంతో ప్రమాదాల తీవ్రతను ఇక్కడి నుంచే వీక్షించి వేగంగా, కచ్చితత్వంతో స్పందించేలా సిబ్బందికి అనుభవజ్ఞులు సూచనలు ఇస్తారు. ఫోన్ కాల్ అందుకున్న సమయం నుంచి ప్రమాద స్థలికి చేరుకునే వరకూ జీపీఎస్ ద్వారా ఫైరింజన్‌ను పర్యవేక్షిస్తారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రమాదాలను త్వరగా అదుపు చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించవచ్చని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు.

# 16నెలలు జైలుపాలైనవారూ నన్ను భయపెట్టాలని చూశారు

శ్రీకాకుళం, అక్టోబరు 9 హైందవ ధర్మాన్ని, హిందూ దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత హిందువలందరిపైనా ఉందని గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మనాథ క్షేత్రంలో ఆయన బుధవారం జరిగిన ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వంశపారంపర్య ధర్మకర్త హోదాలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ 'దేవాలయాల ట్రస్టు బోర్డు సభ్యులు బాధ్యతగా ఎవరిపని వారు చేయాలి. ఆలయాల అభివృద్ధి కోసం పనిచేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం. దేవుడికి సేవచేసే అవకాశం లభించినవారు.. దేవుని సేవలో భాగస్వాములు కావాలి' అని అన్నారు. అంతేకాకుండా, 'అవినీతి కేసులో 16 నెలలు జైలులో గడిపిన వారు కూడా నన్ను భయపెట్టాలని చూశారు. గత ప్రభుత్వ హయాంలో నాపై ఎన్నో కేసులు పెట్టారు. వాటికి ఏనాడూ భయపడలేదు. నేను దేనికీ భయపడను. దైవం అండగా ఉంటుంది. చట్టాలను అందరూ గౌరవించాలి' అని వ్యాఖ్యానించారు. అనంతరం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, విజయనగరం ఎమ్మెల్యే అతిథి గజపతితో కలసి శాలిహుండం కొండపై ఉన్న బుద్ధిస్ట్ మ్యూజియంను సందర్శించారు.



# రాయవరం బాణసంచా పేలుడుపై దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశం

అమరావతి, అక్టోబర్ 9: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం (%ూ్రా +శీక్%) ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ నియమిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు గురువారం నాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమించింది. దర్యాప్తు కమిటీ సభ్యుడుగా ఐ.జి. ఆకే రవికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాయవరంలోని బాణ సంచా తయారీ కేంద్రంలో పేలుడికి కారణాలను అన్వేషించాలని ఆదేశాల్లో వెల్లడించింది. దుర్ఘటనకు బాధ్యులు ఎవరో తేల్చాలని తెలిపింది. ఈ తరహా ఘటనలు జరగకుండా నివారణ చర్యలు సిఫార్సు చేయాలని ఆదేశించింది. వారంలోగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది. విచారణ కమిటీకి సహకరించాలని కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీకి ప్రభుత్వం ఆదేశించింది.



# ఎమ్మెల్యేనాగేశ్వరరావు,అధికారులకు అభినందనలు

**నమస్తే హైదరాబాద్ :**ఆర్ డి ఎస్ ఎస్ స్కీం లో రూరల్ గ్రామాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా ను ఇచ్చే భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యనిర్వాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు చొరవ తో ఏపీసిపిడిసిల్ డిస్కమ్ అధికారులు కొత్త స్తంభాలు,కొత్త లైన్ లను ఏర్పాటుచేసి పోలినేనిచెరువు, గరుకుపాలెం ,వీరన్నపాలెం, కట్లమ్మపాలెం, చుండి, కాకర్లపాలెం గ్రామాలలో ఉన్న పాత స్తంబాలనుతొలగించి కొత్త స్తంభాలు,పాత తీగలను తొలగించి కొత్త తీగలతో పై గ్రామాలు కు ఇదివరకు ఉన్న వ్యవసాయం లైన్ లొ నుండి తొలగించి కొత్తగా ఏర్పాటు చేసిన లైన్ ద్వారా 24 గంటలు త్రి ఫేస్ కరెంటు ని సరఫరా చేస్తున్నందుకు అ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే,విద్యుత్ శాఖ ఇంజనీర్లు, సిబ్బందికి సంతోషన్ని వ్యక్తపరుస్తూ అభినందనలను తెలియ జేశారు.తదుపరి కలవల్ల, బడేవారిపాలెం, శాఖవరము టీపీపాలెం , జెడ్ ఉప్పలపాడు అమ్మపాలెం ,బంగారక్కపాలెం, రాళ్లపాడు, లింగపాలెం గ్రామాలకు నూతన లైన్లను ఏర్పాటు చేసి24 గంటలు త్రి ఫేస్ కరెంటు ని ఇస్తామని మండల విద్యుత్ శాఖ అధికారి తాటికొండ మధుబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు..

# ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి ఏపీవో కోటమ్మ



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి అని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం ఏపీ ఓ కోటమ్మ గురువారం అన్నారు మండల వ్యాప్తంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ జాబు కార్డులు ఉన్న ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ నమోదు చేస్తున్నట్లు చెప్పారు ఎవరైనా ఈ కేవైసీ నమోదు చేసుకోకపోతే వెంటనే మీ గృహాల వద్ద కు వచ్చే ఫీల్డ్ సిబ్బంది చేత ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలి అని తెలియజేశారు

## స్కూల్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచిన మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు..



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ:- స్థానిక నరసరావుపేట రోడ్డు లోని ఎన్ఎస్పి జడ్పీ హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటల పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, యోగ, షటిల్ ,బ్యాట్మెంటన్ విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ఎన్నికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో సెలెక్ట్ అయిన విద్యార్థులు డివిజన్ పరిధిలో ఆడుతారని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని, క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తి ముఖ్యమని అన్నారు. అనంతరం ఎన్నికైన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఏటీపీ యోగయ్య, పి.ఈ. టి. జోనా నాయక్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరేశ్వర స్వామి పాలకమండల సభ్యురాలుగా ఉషారాణి



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా అమరావతి మండలం అమరేశ్వర స్వామి పాలకవర్గం గురువారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు అమరావతి గ్రామానికి చెందిన మేడికొండు ఉషారాణి పాలకవర్గ సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే గారికి ఈ పదవి దక్కినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఉషారాణి వారి భర్త భాగ్యరాజు మరియు వారి సోదరులు కుటుంబమంతా 1983 స ,నుండి గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని అమరావతి మండలంలో బలోపేతం చేస్తూ వస్తున్నారు పార్టీకి కట్టుబడి పేద ప్రజల పక్షాన నిలబడుతూ పార్టీని బలోపేతం చేస్తున్నారు వారు చేసిన కృషికి ఫలితమే ఈ పాలకమండలిలో గౌరవ సభ్యురాలుగా ఉషారాణిని ఎమ్మెల్యే గుర్తించారు ఈ పదవికి ఎన్నికైన ఉషారాణికి పలువురు పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు మహిళలు అభినందనలు తెలిపారు



# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న నందిగాం ఆశీర్వాదం



**నమస్తే హైదరాబాద్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా



అచ్చంపేట మండల టిడిపి అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వలన ఎలక్ట్రిక్ పరికరాలు, గృహపకరణాలు, వ్యవసాయ పరికరాలు, ద్విచక్ర వాహనాలు నిత్యవసర ధరలపై భారీగా ధరలు తగ్గాయని అన్నారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం ఎంపీపీ భూక్య రమేష్ నాయక్ ఎండిఓ కొయ్య శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ షేక్ జానీ మెడికల్ ఆఫీసర్ సాయి తేజ హెచ్ ఈ ఓ వెంకట్రావు జిఎస్టి అధికారి సుధాకర్ ఏఎంసీ డైరెక్టర్ చల్ల అనుపాకళ బుర్రి కిరణ్ పంచాయతీ సెక్రటరీ పంతులు నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అమరేశ్వర స్వామి పాలకమండల సభ్యురాలుగా ఉషారాణి





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా అమరావతి మండలం అమరేశ్వర స్వామి పాలకవర్గం గురువారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు అమరావతి గ్రామానికి చెందిన మేడికొండు ఉషారాణి పాలకవర్గ సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే గారికి ఈ పదవి దక్కినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఉషారాణి వారి భర్త భాగ్యరాజు మరియు వారి సోదరులు కుటుంబమంతా 1983 స ,నుండి గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని అమరావతి మండలంలో బలోపేతం చేస్తూ వస్తున్నారు పార్టీకి కట్టుబడి పేద ప్రజల పక్షాన నిలబడుతూ పార్టీని బలోపేతం చేస్తున్నారు వారు చేసిన కృషికి ఫలితమే ఈ పాలకమండలిలో గౌరవ సభ్యురాలుగా ఉషారాణిని ఎమ్మెల్యే గుర్తించారు ఈ పదవికి ఎన్నికైన ఉషారాణికి పలువురు పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు మహిళలు అభినందనలు తెలిపారు

# అమరావతి అమరేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే ప్రవీణ్





**నమస్తే హైదరాబాద్ :** నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే.నూతనంగా ఎన్నికైన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన ఎమ్మెల్యే.

దేవునికి సేవ చేసే బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలన్న ఎమ్మెల్యే

పంచరామాలలో ఒకటైన అమరావతి అమరేశ్వర స్వామి ప్రతిష్ఠకు ఎలాంటి సమస్య రాకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్న ఎమ్మెల్యే.

రానున్న రోజుల్లో అమరావతిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంతో పాటు ఆలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేలా మరింతగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.

# నేడు ఉత్తర కోస్తా, సీమలో భారీ వర్షాలు



విశాఖపట్నం/అమరావతి, అక్టోబరు 9 దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమరిన్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. ఇంకా సముద్రం నుంచి తేమగాలులు భూ ఉపరితలంపైకి వీస్తుండటంతో రాష్ట్రంలో అనేకచోట్ల బుధవారం ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. తిరుపతి జిల్లా డక్కిలిలో 8.4, అనకాపల్లి జిల్లా ఈ.మర్రిపాలెంలో 8, నెల్లూరు జిల్లా దగదర్తిలో 7.6, ఏలూరు జిల్లా కాకర్లమూడిలో 6.2, అల్లూరి జిల్లా అరకులో 6.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరో వారం రోజుల్లో నైరుతి రుతుపవనాలు నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయని, ఈ మధ్యకాలంలో వాతావరణ మార్పుల ప్రభావంతో తీవ్రమైన అనిశ్చితి నెలకొని ఉరుములు, పిడుగులు సంభవిస్తున్నాయని వాతావరణ అధికారి ఒకరు తెలిపారు. ఈనెల పదో తేదీన ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, దాని ప్రభావంతో 11న అల్పపీడనం ఏర్పడనున్నట్టు పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్, ఒడిశాల్లో వర్షాలు కురుస్తాయని, ఉత్తరకోస్తాలోనూ కురిసే అవకాశం ఉందని తెలిపారు. కాగా, రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్ర, రాయలసీమలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# డీఎస్సీ అభ్యర్థులకు గుడ్‌న్యూస్.. నోటిఫికేషన్ డేట్ వచ్చేసింది..

రాష్ట్రంలోని డీఎస్సీ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది జనవరిలో డీఎస్సీ పరీక్షలకు నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల చేసిన మూడు నెలలకే అంటే మార్చిలోనే డీఎస్సీ పరీక్ష కూడా నిర్వహిస్తామని విద్యాశాఖపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఇందులో భాగంగానే ఈ వచ్చే నెల మూడో వారంలో టెట్ పరీక్ష కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపింది. అంతేకాకుండా ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌లో టెట్, డిఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని.. కొత్త డిఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలు చేస్తామన్నారు.2026 జనవరి లో నోటిఫికేషన్, మార్చిలో డిఎస్సీ, స్పెషల్ డిఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 78మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యటనకు పంపించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించినట్టు పేర్కొన్నారు.



# పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి ప్రాధాన్యం

## టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు



**నమస్తే హైదరాబాద్ :** టిడిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి ప్రాధాన్యం ఉంటుందని పామూరు మండలం టిడిపి అధ్యక్షుడు బొల్ల నరసింహారావు, ఏం సి చైర్మన్ యారవ రమ శ్రీనివాస్ లు అన్నారు. టీడీపీ కుటంబ సాధికార సారదులతో గురువారం కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో తెదేపా మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో మహాలక్ష్మి మిల్క్ డైరీ కార్యాలయంలోసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ తెదేపా పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని తప్పకుండా వారి కష్టాన్ని గుర్తిస్తుందన్నారు. మండల పట్టణ గ్రామ బూత్ పరిధిలో 60 ఓటర్లకు కె ఎస్ ఎస్ మెంబర్స్ బాధ్యతల గురించి సలహాలు, సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా చేయాలని చెప్పారు. అర్హులైన అందరికీ అన్ని రకాల పథకాలను అందేలా చూడాలని, ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు అమీర్ బాబు, ఉపాధ్యక్షులుఇర్రి కోటిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పందిటి హరీష్, దశరథ రాములు, గుంటుపల్లి శ్రీనివాసులు, సోమిశెట్టి నారాయణ,అడుసుమ ల్లి ప్రభాకర్, బద్ధిపూడి మార్క్, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, నియోజకవర్గ యువత అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు , మన్నం వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు కావేరిరసూల్, అంచూరి వెంకటేశ్వర రెడ్డి, షేక్ మోబినా మౌలాలి, కోడిగుంపల షేక్ నాయబ్ రసూల్, మహిళా నేతలు షేక్ షాహిర, రవణమ్మ, తెలుగుదేశం నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలు నగరంలోని స్పా సెంటర్లపై ఏక కాలంలో దాడులు నిర్వహించిన ప్రకాశం పోలీసు బృందాలు

**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలు నగరంలోని స్పా సెంటర్లపై ఏక కాలంలో దాడులు నిర్వహించిన ప్రకాశం పోలీసు బృందాలు


స్పా సెంటర్ల పేరుతో చట్టవిరుద్ధమైన, అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

చట్టవ్యతిరేక, అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలు కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ, ఆర్.శ్రీనివాసరావు , ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలసి గురువారం ఒంగోలు టౌన్ లోని 9 స్పా సెంటర్లపై సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది 9 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీలో స్పా సెంటర్ల నిర్వహణకు సంబంధించిన లైసెన్సులు, అనుమతులు, ఉద్యోగుల వివరాలను పూర్తిగా పరిశీలించారు. స్పా సెంటర్లలోని సీసీ కెమెరాల పనితీరు, అంతర్గత నిర్మాణ శైలి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

స్పా, మసాజ్ సెంటర్ల పేరుతో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు, అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడానికి ప్రకాశం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు.

ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీలో ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు,ఒంగోలు సబ్ డివిజన్ ఎస్సైలు నాగమలేశ్వరావు, సుధాకర్, పున్నారావు, అజయ్ బాబు, వెంకట్ సైదులు, నాగేంద్ర కుమార్, ఫణిభూషణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు...




# త్వరలోనే ఆర్డీటీపై పాజిటివ్ వార్త: మంత్రి పయ్యావుల



నంతపురం, అక్టోబర్ 9: జీఎస్టీ తగ్గింపు ఫలాలు సామాన్యులకు చేరాలని జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం నాడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గించామని తెలిపారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.18 వేలు నుంచి 20 వేలు ఆదా అవుతోందన్నారు. రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా మాట్లాడారని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై కేంద్రమంత్రి అమిత్ షా తో మాట్లాడారని.. పేదలకు మంచి చేస్తున్న ఆర్డీటీ గురించి త్వరలో మంచి వార్త వింటారని చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి చీప్ రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. మెరుగైన సేవలు కోసమే పీపీపీ మోడల్ అని స్పష్టం చేవారు. ప్రపంచం ఓ వైపు పోతుంటే జగన్.. ఏపీని వెనక్కి లాగాలని చూస్తున్నారని విమర్శించారు. ఊరందరిదీ ఓ దారి అయితే ఉలిపిరికట్టది ఓ దారి అన్న చందంగా జగన్ తీరు ఉందంటూ మంత్రి ఎద్దేవా చేశారు.అంతకు ముందు.. సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగంగా మెడికల్ షాపుల్లో ధరలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిశీలించారు. మెడికల్ షాపుల్లో గతం కంటే తగ్గిన ధరలను మంత్రి కేశవ్ చూపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలను ఎక్కడ ప్రైవేటీకరణ చేయడం లేదన్నారు. పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయడం కోసం మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ ప్రయత్నమన్నారు. చీప్ పాలిటిక్స్ చేయడం జగన్ మార్చుకోవాలని.. పీపీపీ మోడల్ అనేది సరైన నిర్ణయమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన అనేది సూపర్ జీఎస్టీ సేవింగ్స్‌లో భాగమని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు.

# తుంగభద్ర డ్యాంకు..వచ్చే జూన్‌కల్లా కొత్త గేట్లు

బళ్లారి, అక్టోబరు 8 తుంగభద్ర డ్యాంకు వచ్చే ఏడాది జూన్ నాటికి మొత్తం 33 కొత్త క్రస్ట్ గేట్లనూ అమర్చుతామని తుంగభద్ర డ్యాం బోర్డు చైర్మన్ ఎస్‌కే పాండే తెలిపారు. బుధవారం బళ్లారిలోని ఎల్లెల్సీ కార్యాలయంలో ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఈ జలాశయం విషయంలో ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని.. కొత్త క్రస్ట్ గేట్ల ఏర్పాటుకు అవసరమైన నిధుల్లో ఏపీ ప్రభుత్వం రూ.55 కోట్లు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. మిగిలిన నిధులను రెండో విడతలో విడుదల చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం టీబీ డ్యాం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులను కూడా మంజూరు చేసిందని చెప్పారు. డ్యాంలో ప్రస్తుతం 80 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిశాయని, రైతులకు సాగునీటికి ఇబ్బంది కలుగలేదని అన్నారు. క్రస్ట్ గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడు, కేంద్ర జలసంఘం సూచనల ప్రకారం డ్యాంకు ఉన్న 33 గేట్లనూ మార్చి, కొత్తవాటి ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. 'కొత్త గేట్ల తయారీ టెండరు దక్కించుకున్న గుజరాత్ కంపెనీ.. ఇక్కడే రెండు ప్రాంతాల్లో వాటిని తయారుచేస్తోంది. తయారీ పూర్తి కావచ్చింది. నవంబరు నుంచి క్రస్ట్ గేట్లను అమర్చే పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. కొత్త గేట్ల తయారీలో నాణ్యత, ఇతర అంశాలను పరిశీలించేందుకు కేంద్రం నిపుణుల కమిటీని నియమించిందని చెప్పారు. అంతకుముందు పాండే తుంగభద్ర దిగువ కాలువను 200 కి.మీ. నుంచి 250 కి.మీ. వరకూ పరిశీలించారు. ఆయన వెంట బోర్డు ఎస్ఈ నారాయణ నాయక్, బోర్డు కార్యదర్శి ఓఆర్‌కే రెడ్డి, ఎస్‌డీవోలు హసేన్ బాషా, విశ్వనాథ్, సురేశ్, ప్రవీణ్, ఈఈ నాగరాజ్‌రావు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ జేఏసీ చర్చలు విఫలం

అమరావతి, అక్టోబరు 9 ఏపీ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీతో విద్యుత్ సంస్థల యాజమాన్యం బుధవారం చర్చలు నిర్వహించింది. ట్రాన్స్‌కో ఎస్ఎల్‌డీ భవనంలో జరిగిన ఈ చర్చల్లో విద్యుత్ ఉద్యోగుల స్టీరింగ్ కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, సభ్యులు పృథ్వీతేజ్, సంతోషరావు తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు. 29 ప్రధాన డిమాండ్లపై చర్చించారు. చర్చల అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. చర్చలు ఫలించలేదని, సమ్మె తప్ప మరో మార్గం లేదని చెప్పారు. చర్చల్లో జేఏసీ చైర్మన్ ఎస్.కృష్ణయ్య, కన్వీనర్ రాఘవరెడ్డి, కో-చైర్మన్ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సీఎం చంద్రబాబును కలిసిన- ఒంగోలు ఎంపీమాగుంట శ్రీనివాసులు రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ,వెలగపూడి లోని సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం కలిసారు.ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాలలో బాగా వెనుకబడిఉన్నందున, దాని పరిధిలో భూ సేకరణ జరిగిన ఒంగోలు విమానాశ్రయం నిర్మాణ అనుమతులు త్వరితగతిన పొంది, పనులు మొదలు పెట్టడం గురించి, కొండపి, కనిగిరి, మార్కాపురం యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 39 రోడ్లు పునర్నిర్మాణానికి పి.యం.జి.ఎస్.వై. ) పథకం క్రింద రూ. 135 కోట్లు మంజూరు చేయించడం గురించి, కోస్టల్ కారిడార్ రోడ్డు నిర్మాణం గురించి పీఎం ఈ బస్ సేవా పథకం క్రింద ఒంగోలు లోని ఏపీఎస్ఆర్టీసీకి ఎలక్ట్రిక్ బస్సులను కేయించాలని కేంద్రంతో సంప్రదించి వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయవలసినదిగా ఆయనను కోరారు. సీఎం సానుకూలంగా స్పందించి కేంద్రంతో సంప్రదించి ఒంగోలు విమానాశ్రయం, పి.యం.జి.ఎస్.వై. పథకం క్రింద రోడ్లు, కోస్టల్ కారిడార్ రోడ్డు, ఒంగోలు ఆర్టీసీ కి ఎలక్ట్రిక్ బస్సులనుత్వరలోనే మంజూరు చేస్తానని తెలియ జేశారు.

# బనకచర్లపై ముందుకే



అమరావతి, అక్టోబరు తెలంగాణ, కర్ణాటక వ్యతిరేకిస్తున్నా.. పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకంపై ముందుకే వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ భావిస్తోంది. ప్రాజెక్టు చేపట్టడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని నిర్ణయించిన రాష్ట్ర జలవనరుల శాఖ.. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) తయారీకి సంకల్పించింది. గోదావరి జలాలను బనకచర్ల గుండా రాయలసీమకు తరలించేందుకు రూ.81వేల కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టు ముందస్తు సాధ్యాసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్)ను జలశక్తి శాఖకు, జల సంఘానికి సమర్పించడం.. దానిపై సంబంధిత రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్రం కోరడం.. వరద జలాల అందుబాటుపై రాష్ట్రప్రభుత్వాన్ని జలసంఘం కొన్ని వివరణలు అడగడం.. తగు అనుమతులతో మళ్లీ తమ వద్దకు రావాలని సూచించడం తెలిసిందే. తెలంగాణ, కర్ణాటకల కొర్రీలు, ఇంత భారీ వ్యయంతో ప్రాజెక్టు చేపట్టేకన్నా.. రూ.10 వేల కోట్లు ఖర్చుచేస్తే రాయలసీమలో కీలక ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయని సాగునీటి నిపుణులు, రైతు సంఘా ల నాయకుల సలహాల నేపథ్యంలో కొన్నాళ్లుగా ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం నుంచి కదలిక లేదు. ఇప్పుడు డీపీఆర్ తయారీని తెరపైకి తెచ్చింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకం సమగ్ర నివేదిక తయారీకి ఆసక్తి చూపే సంస్థల కోసం గుంటూరు జిల్లా జల వనరుల శాఖ ఈ నెల 5న టెండర్లు పిలిచింది. ఈ పథకానికి సంబంధించి పీఎఫఆర్‌ను ఇప్పటికే కేంద్రానికి సమర్పించామని.. అందుచేత డీపీఆర్‌ను సిద్ధం చేయాలని కోరింది. ప్రత్యేకించి తొలి దశలో పోలవరం నుంచి నల్లమల సాగర్ వరకు విడిగా సమగ్ర నివేదికను కోరనుంది.

# రైలులో రెచ్చిపోయిన కామాంధుడు.. మహిళా ఉద్యోగిపై..



ఈ మధ్య కాలంలో రైళ్లలో ఆడవారిపై అకృత్యాలు అధికమైపోయాయి. కళ్లు మూసుకుపోయిన స్థితిలో కామాంధులు రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారు. బాలికల దగ్గరినుంచి ముసలి వాళ్ల వరకు వయసుతో సంబంధం లేకుండా ఆడవారితో తప్పుగా ప్రవర్తిసున్నారు. కొన్ని రోజుల క్రితం ఓ వ్యక్తి లోకల్ ట్రైన్‌లో యువతితో తప్పుగా ప్రవర్తించాడు. దీంతో ఆ యువతి అతడికి సరైన విధంగా బుద్ధి చెప్పింది. తాజాగా, తమిళనాడులోని ఈరోడ్‌కు చెందిన మహిళకు రైలులో దారుణమైన అనుభవం ఎదురైంది. ఓ వ్యక్తి ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు.ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. తమిళనాడు, ఈరోడ్‌కు చెందిన 24 ఏళ్ల మహిళ బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. మంగళవారం రాత్రి కుర్లా ఎక్స్‌ప్రెస్ రైలులో బెంగళూరునుంచి ఈరోడ్‌కు బయలు దేరింది. రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణం చేస్తూ ఉంది. అదే రైలులో చిత్తూరుకు చెందిన 45 ఏళ్ల శంకర్ కూడా ప్రయాణిస్తున్నాడు. అతడు వస్త్ర వ్యాపారం చేయడానికి ఈరోడ్ వెళుతున్నాడు. బుధవారం ఉదయం రైలు ధర్మపురి దాటిన తర్వాత శంకర్ తన పాడు బుద్ధి బయటపెట్టాడు.ఆ మహిళపై లైంగిక దాడి చేయడానికి ప్రయత్నించాడు. షాక్‌కు గురైన మహిళ గట్టిగా కేకలు వేయటం మొదలెట్టింది. దీంతో తోటి ప్రయాణికులు అక్కడికి చేరుకుని శంకర్‌ను పట్టుకున్నారు. నిన్న తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో సేలం రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


# సినిమా



## హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్.. తండ్రీ కొడుకులిద్దరితోనూ ఆడిపాడిన ఏకైక హీరోయిన్ ఎవరో తెలుసా?

సీనియర్ ఎన్టీఆర్ వారసుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు హరికృష్ణ, చైల్డ్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించారు. ఆ తర్వాత హీరోగానూ, సహాయక నటుడిగానూ మెప్పించారు. మోహన్ బాబు శ్రీరాములయ్య సినిమాలో కామ్రేడ్ సత్యంగా నటించిన హరికృష్ణ సీతారామరాజు సినిమాలో నాగార్జునతో కలిసి నటించారు ఆ తర్వాత లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య, టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్, స్వామి, శ్రావణమాసం తదితర సినిమాల్లోనూ యాక్ట్ చేశారు హరికృష్ణ. ఇక సినిమా ఇండస్ట్రీలో నందమూరి వారసత్వాన్ని జూనియర్ ఎన్టీఆర్ కొనసాగించారు. అతి పిన్న వయసులోనే అద్భుతమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.ఆర్ఆర్ఆర్ సినిమాతో ఎన్టీఆర్ రేంజ్ పాన్ వరల్డ్ కు పాకింది. కాగా హరికృష్ణ- ఎన్టీఆర్ లతో ఎంతో మంది హీరోయిన్లు కలిసి నటించారు.భానుప్రియ, సౌందర్య, రమ్యకృష్ణ, సిమ్రాన్ వంటి అందాల తారలు హరికృష్ణతో జోడీ కట్టారు. ఇక ఎన్టీఆర్ తో అయితే అమీష పటేల్, సమీరా రెడ్డి, అలియా భట్ వంటి బాలీవుడ్ నటీమణులు కూడా రొమాన్స్ చేశారు. అయితే ఒక టాలీవుడ్ హీరోయిన్ మాత్రం ఈ హీరోలిద్దరితో కలిసి నటించింది. తండ్రీ కొడుకులతో కలిసి ఆడిపాడింది. ఆ హీరోయిన్ మరెవరో కాదు సీనియర్ నటి రమ్యకృష్ణ.జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన సింహాద్రి సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో మెరిసింది రమ్యకృష్ణ. తారక్ తో కలిసి స్టెప్పులేసింది. అలాగే నా అల్లుడు సినిమాలోనూ ఎన్టీఆర్ తో కలిసి డ్యాన్స్ లు చేసింది. అంతకు ముందు హరికృష్ణ నటించిన ఒక సినిమాలో కథానాయికగా నటించింది రమ్యకృష్ణ. సముద్ర తెరకెక్కించిన టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్ సినిమాలో హరికృష్ణతో కలిసి నటించిందీ అందాల తార. అలా మొత్తానికి తండ్రీ కొడుకులిద్దరితో కలిసి ఆడిపాడిన ఏకైక హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది రమ్యకృష్ణ. ఇక నందమూరి నటసింహం బాలకృష్ణ, రమ్యకృష్ణలది టాలీవుడ్ లో హిట్ కాంబినేషన్. వీరి కాంబోలో బ్లాక్ బస్టర్ సినిమాలు వచ్చాయి.కాగా ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. దీనికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. రుక్మిణీ వసంత్ ఇందులో కథానాయికగా నటిస్తోంది. దీంతో పాటు దేవర 2 సినిమాలోనూ తారక్ నటించాల్సి ఉంది. అలాగే మరికొన్ని సినిమాలకు కూడా తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.





## అమేజింగ్.. రోజుకు 2 అరటిపండ్లు తింటే ఏమవుతుందో తెలుసా..?

ప్రతిరోజూ మన ఆహారంలో పండ్లు చేర్చుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. అలాంటి పోషకాల గనిలో ముఖ్యమైనది అరటిపండు. మీరు రోజుకు కేవలం రెండు అరటిపండ్లు తినడం మొదలుపెడితే.. మీ ఆరోగ్యంలో సానుకూలమైన, అద్భుతమైన మార్పులను గమనించవచ్చు. అరటిపండులో ఉండే అద్భుతమైన పోషకాలు మీ శరీరానికి ఎలా మేలు చేస్తాయో తెలుసుకుందాం.తక్షణ శక్తి వనరు అరటిపండ్లు సహజమైన చక్కెరలు, ఫైబర్ యొక్క గొప్ప మిశ్రమం. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే జిమ్‌కి వెళ్లేవారు, అథ్లెట్లు వ్యాయామానికి ముందు, తర్వాత అరటిపండ్లు తినడానికి ఇష్టపడతారు. దీనివల్ల కండరాలకు శక్తి అంది. త్వరగా అలసట రాకుండా ఉంటుంది.

జీర్ణవ్యవస్థకు బలం

అరటిపండ్లు జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా పనిచేస్తాయి. వీటిలోని డైటరీ ఫైబర్ ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. అంతేకాక వీటిలో ఉండే ప్రీబయోటిక్స్ ప్రేగులలో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి అరటిపండ్లు తినడం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.

గుండెకు రక్షగా పొటాషియం

అరటిపండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా అవసరమైన ఖనిజం. పొటాషియం శరీరంలో సోడియం ప్రభావాన్ని సమతుల్యం చేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజుకు రెండు అరటిపండ్లు తినడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

మానసిక స్థితి మెరుగుపడుతుంది

ఈ రోజుల్లో సర్వసాధారణంగా మారిన ఒత్తిడిని తగ్గించడంలో కూడా అరటిపండు సహాయపడుతుంది. అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే పదార్థం ఉంటుంది. ఈ ట్రిప్టోఫాన్ వల్ల శరీరం సెరోటోనిన్ అనే మంచి అనుభూతిని కలిగించే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మంచి నిద్రను కూడా ప్రోత్సహిస్తుంది.

రక్తహీనత నివారణ

శరీరంలో ఐరన్ లోపం కారణంగా రక్తహీనత లేదా రక్త లోపం ఏర్పడుతుంది. అరటిపండ్లలో ఐరన్, విటమిన్ %దీ%6 పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడడంతో పాటు రక్తహీనతను నివారించడంలో తోడ్పడతాయి.

బరువు తగ్గడంలో సహాయం

అరటిపండ్లలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీనివల్ల అతిగా తినకుండా నిరోధించవచ్చు. ఈ క్రమంలో బరువు తగ్గడానికి ఇది పరోక్షంగా ఉపయోగపడుతుంది.



## షుగర్ నుంచి బరువు తగ్గడం వరకు.. ఈ ఒక్కటి తాగితే చాలు.. కళ్లుచెదిరే బెనిఫిట్స్..

మీకు తెలుసా.. మనం రోజు తాగే అల్లం టీ మామూలు టీ కాదు.. ఇది ఒక సూపర్ పవర్ డ్రింక్ అని చెప్పొచ్చు. ఆయుర్వేదం దీనిని ఔషధంగా వాడింది అంటే దాని పవర్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఉదయం ఒక కప్పు అల్లం టీ తాగితే రోజంతా ఎనర్జీగా ఉంటారు. అసలు అల్లం టీ వల్ల కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం..కడుపు సమస్యలకు రాంరాం

అల్లం టీ కడుపు సమస్యలకు దివ్యౌషధం లాంటిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గ్యాస్, అసిడిటీని తగ్గిస్తుంది. భోజనం తర్వాత తాగితే జీర్ణం బాగా అవుతుంది. మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది. కడుపుకి ఇది చాలా రిలాక్సింగ్‌గా పనిచేస్తుంది.

బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ ఫ్రెండ్

మీరు బరువు తగ్గాలని అనుకుంటున్నారా? అయితే అల్లం టీని ట్రై చేయండి. ఇది మీ మెటబాలిజంను పెంచుతుంది. అంటే మీ శరీరం కేలరీలను వేగంగా కరిగిస్తుంది. దీనివల్ల కొవ్వు పేరుకుపోవడం తగ్గి, బరువు తగ్గడం ఈజీ అవుతుంది.సహజమైన నొప్పి నివారిణిఅల్లం టీలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలో నొప్పి, మంటను తగ్గిస్తాయి. కండరాల నొప్పి, కీళ్ల నొప్పి ఉన్నవారికి ఇది చాలా మంచిది. అంతేకాదు పీరియడ్స్ నొప్పి నుంచి కూడా ఇది ఉపశమనం ఇస్తుంది. ఇది ఒక నేచురల్ పెయిన్ కిల్లర్ లా పనిచేస్తుంది.

వికారం, వాంతులకు చెక్ ప్రయాణించేటప్పుడు వాంతులు లేదా వికారం సమస్య ఉందా? లేక గర్భిణీ స్త్రీలలో కనిపించే మార్నింగ్ సిక్నెస్ అయినా సరే, అల్లం టీ తాగితే వెంటనే ఉపశమనం దొరుకుతుంది. వికారం సమయంలో అల్లం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

ఇమ్యూనిటీ బూస్టర్ అల్లం టీలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు మీ రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుతాయి. ఇది జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఇది శరీరాన్ని వెచ్చగా, ఎనర్జీగా ఉంచుతుంది.

## టీమిండియాకు 'బ్యాడ్ న్యూస్'.. రెండో టెస్ట్ పిచ్‌తో కష్టమే భయ్యో..

భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో, రెండో టెస్ట్ పిచ్ వివరాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మొదటి టెస్ట్‌లో స్పిన్నర్లు అద్భుతంగా రాణించినప్పటికీ, రెండో టెస్ట్‌కు సిద్ధం చేసిన పిచ్ మాత్రం స్పిన్నర్లకు నిరాశ కలిగించేలా ఉంది.స్పిన్నర్లకు ప్రతికూల పరిస్థితులు..? అహ్మదాబాద్‌లో జరిగిన మొదటి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత స్పిన్నర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ కీలక పాత్ర పోషించారు. అయితే, సిరీస్‌లో నిర్ణయాత్మకమైన రెండో టెస్ట్‌కు సిద్ధం చేసిన పిచ్‌పై ప్రస్తుతం ఉన్న నివేదికలు స్పిన్ బౌలర్లకు ఆందోళన కలిగిస్తున్నాయి. రెండవ టెస్ట్ మ్యాచ్‌లో పిచ్ స్పిన్ మ్యాజిక్‌కు అంతగా సహకరించకపోవచ్చని తెలుస్తోంది. పిచ్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ పిచ్‌పై పేసర్లు (%ఖీఘర్ దీశీఒశ్రీవతీం%) ఆధిపత్యం చెలాయించే అవకాశం ఉంది. కాగా, ఈ పిచ్ మొదటి రోజుల్లో బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. దీంతో బ్యాట్స్‌మెన్‌లు సుదీర్ఘ ఇన్నింగ్స్‌లు ఆడేందుకు సిద్ధంగా ఉండవచ్చు.ఐదవ రోజు కీలకం..

మ్యాచ్ ముదిరే కొద్దీ, ముఖ్యంగా నాలుగో, ఐదో రోజుల్లో మాత్రమే పిచ్ నెమ్మదించి, స్పిన్నర్లకు కొద్దిగా టర్న్ లభించే అవకాశం ఉంది. కానీ, మొదటి టెస్టుతో పోలిస్తే స్పిన్ ప్రభావం చాలా తక్కువగా ఉండవచ్చు.

టీమిండియా వ్యూహంపై ప్రభావం..

సాధారణంగా భారత గడ్డపై జరిగే టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియా స్పిన్నర్లపై ఎక్కువగా ఆధారపడుతుంది. కానీ, ఈ పిచ్ నివేదికల దృష్ట్యా భారత జట్టు తమ బౌలింగ్ కూర్పును మార్చవచ్చు.

ముఖ్యంగా టీమిండియా స్పిన్నర్లైన రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లేదా కుల్దీప్



యాదవ్ వంటి వారు తమ మ్యాజిక్‌ను చూపించడం కష్టం కావొచ్చు.

ఇక పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి ఫాస్ట్ బౌలర్లు తమ స్వింగ్, వేగంతో వికెట్లు పడగొట్టడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. పిచ్‌పై మంచు (%ణవష%) ప్రభావం కూడా ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా మారవచ్చు.

అలాగే, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటే, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ వంటి టాప్ ఆర్డర్ బ్యాటర్లు భారీ స్కోర్లు సాధించడానికి ప్రయత్నించాలి.

జట్టులో మార్పులు..?

పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉంటే, టీమిండియా అదనపు ఫాస్ట్ బౌలర్‌ను జట్టులోకి తీసుకునే ఆలోచన చేయవచ్చు. ప్రస్తుతం జట్టులో ఉన్న స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లలో ఒకరిని తప్పించి, మూడో పేసర్‌తో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఏది ఏమైనా, టెస్ట్ సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తున్న భారత జట్టుకు ఈ పిచ్ ఒక కొత్త సవాలును విసరనుంది. స్పిన్నర్ల మద్దతు లేకుండా ఫాస్ట్ బౌలర్లు ఏ మేరకు రాణిస్తారో, బ్యాట్స్‌మెన్‌లు ఎంతవరకు నిలబడతారో చూడాలి.

## వామ్మో! ఇదేం బ్యాటింగ్ సామీ..

టెస్ట్ క్రికెట్ చరిత్రలో అనేక ప్రత్యేకమైన రికార్డులు నమోదవుతుంటాయి. ఆస్ట్రేలియా దిగ్గజం డాన్ బ్రాడ్‌మాన్ నుంచి భారత జట్టు దిగ్గజ ఆటగాళ్ళు సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్ వరకు అందరూ చరిత్ర సృష్టించారు. గవాస్కర్, సచిన్‌లను లిటిల్ మాస్టర్స్‌గా పేరుగాంచారు. ఇద్దరూ టెస్ట్ మ్యాచ్‌లలో 10,000 కంటే ఎక్కువ పరుగులు సాధించారు. ఒకప్పుడు, సునీల్ గవాస్కర్ రెండు దశాబ్దాలకు పైగా టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు, అత్యధిక సెంచరీల రికార్డును కలిగి ఉన్నాడు. టెస్ట్ పరుగులలో 10,000 మార్కును చేరుకున్న మొదటి బ్యాట్స్‌మన్ కూడా ఆయనే.ప్రమాదకరమైన బౌలర్ల యుగంలో..

దీనికి తోడు, గవాస్కర్ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, బౌన్సీ వికెట్లపై అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లపై హెల్మెట్ లేకుండా ఆడాడు. ఇది అతన్ని తనంతట తానుగా ఒక లెజెండ్‌గా మార్చింది. ఆ సమయంలో ఆట బౌలర్ల వైపు ఎక్కువగా పక్షపాతంతో ఉండేదని గుర్తుంచుకోవడం ముఖ్యం.1971, 1987 మధ్య గవాస్కర్ భారత జట్టు తరపున 125 టెస్టులు ఆడాడు. అతను పదవీ విరమణ చేసిన సమయంలో ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్ట్ ఓపెనర్‌గా, చాలా మంది దిగ్గజ టెస్ట్ బ్యాటర్‌గా పేరుగాంచాడు. కాలక్రమేణా అతని రికార్డులు బద్దలయ్యాయి. కానీ అతను విజయానికి ప్రమాణాన్ని నిర్దేశించాడు.

గవాస్కర్ కంటే ముందు పాకిస్తాన్‌లో సరిహద్దు అవతల ఒక దిగ్గజ బ్యాట్స్‌మన్ ఉండేవాడు. ఆ దిగ్గజం తనదైన శైలిలో పేరు తెచ్చుకున్నాడు. అతని పేరు హనీఫ్ మొహమ్మద్. హనీఫ్ 55 టెస్ట్ మ్యాచ్‌ల్లో 43.5 సగటుతో 3915 పరుగులు చేశాడు. 12 సెంచరీలు చేశాడు. అతను 1952 నుంచి 1969 వరకు పాకిస్తాన్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అతని రికార్డులు గవాస్కర్ లాగా ఆకట్టుకోలేకపోయాయి. కానీ, అతని షాట్లు అతని అద్భుతమైన సమయం, ఓర్పు, అందమైన టెక్నిక్ చూడముచ్చటేసేవి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..